26న సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్టోబర్ 26వ తేదీ రాజమహేంద్రవరం విచ్చేయుచున్న సందర్భంగా ముందస్తు ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా ఇన్చార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం ఉదయం దివాన్ చెరువు సమీపంలోని జిబివి లే అవుట్ వద్ద హెలిపాడ్, రూట్ మ్యాప్ పాయింటింగ్‌లను జిల్లా కలెక్టర్ కె మాధవీలత, ఎస్పీ పి జగదీష్, శాసనసభ్యులు జక్కంపూడి రాజాల తో కలిసి పరిశీలించారు. మంత్రి వేణుగోపాల్ మాట్లాడుతూ స్థానికంగా నిర్వహిస్తున్న ప్రైవేటు కార్యక్రమానికి సిఎం హాజరు కానున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్ల పై క్షేత్ర స్థాయిలో అధికారులతో కలిసి పరిశీలన చేసి, దిశా నిర్దేశం చేశామన్నారు. జిల్లా కలెక్టర్ మాధవీలత, ఎస్పీ పి. జగదీష్ లు ఆర్ అండ్ బీ, పంచాయతీ, పోలీస్ అధికారులకు ముందస్తు భద్రత ఏర్పాట్ల పై చర్చించడం జరిగింది. ఈ సందర్భన కార్యక్రమం లో కలెక్టర్ మాధవీలత, ఎస్పీ పి. జగదీష్, ఆర్ అండ్ బి అధికారి ఎస్ బి వి రెడ్డి, డిఈ బివివి మధుసూధన్, స్థానిక ప్రతినిధులు హాజరయ్యారు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రావులపాలెం : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పడి 90 సంవత్సరాలు అయింది, ప్రారంభం నాటి నుండి దున్నేవాడికి భూమి చెందాలని దళితులు, గిరిజనుల కోసం పోరాటం చేసిన సంఘం వ్యవసాయ కార్మిక సంఘం. వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ ఆహ్వాన సంఘం సమావేశం శనివారం రావులపాలెం జట్లు సంఘం ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేగ ప్రభాకర్ మాట్లాడుతూ భారత దేశంలో వ్యవసాయ కార్మికుల కోసం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సాధించడంలో ఈ సంఘం చేసిన పోరాటం ఫలితం అని అన్నారు. అలాగే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రత్యేకంగా కోనసీమ ప్రాంతంలో వ్యవసాయ కార్మిక సంఘం ఎంతో బలమైనది అని జిల్లాలు విడిపోయిన తర్వాత జిల్లాలో నవంబర్ 11, 12న జరగబోతున్న ప్రథమ జిల్లా మహాసభని విజయవంతంగా నిర్వహించాలని, జిల్లాలో ప్రస్తుతం వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చేల వ్యవహరించ కూడదని ఈ మహాసభల సందర్భంగా పోరాటం చేద్దామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ రామకృష్ణ, పార్టీ కార్యవర్గ సభ్యులు రవికుమార్, సమితి సభ్యులు వి శామ్యూల్, రామిరెడ్డి, హేమ, కె శ్యామ్, కర్రీ రోజా తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌ఓకు ఎస్టీయూ నాయకుల వినతి

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల అవలంభిస్తున్న వైఖరికి నిరసనగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఎస్‌టియు నాయకులు చేపట్టిన ఆక్రందన దీక్ష ముగిసన అనంతరం నాయకులు కలెక్టర్ కార్యాలయంలో గల డిఆర్ఓ శ్రీధర్‌రెడ్డికి డిమాండ్స్‌తో కూడిన మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాస్, సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు పి సుబ్బరాజు, టి సంపత్‌కుమార్, డివిఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పది లక్షల కరెన్సీ నోట్లతో అమ్మ వారి అలంకరణ

విశాలాంధ్ర - పిఠాపురం రూరల్ : పిఠాపురం మండలం రాపర్తి గ్రామంలో గల దుర్గా మల్లేశ్వరి అమ్మవారి ఆలయంలో శనివారం కరెన్సీ నోట్లతో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. దాత కర్నీడి ఏడుకొండలు సహకారంతో 10 లక్షల రూపాయలతో అమ్మ వారిని అలంకరణ చేయగా అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి ఏటా అమ్మవారిని కరెన్సీతో అలంకరించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.

బాహుబలి ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : దసరా పర్వదిన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బాహుబలి భారీ ఎగ్జిబిషన్ కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీలు ప్రారంభించారు. బాహుబలి సినిమాలో వేసిన మాహిష్మతి సామ్రాజ్యం సెట్టును ఎగ్జిబిషన్లో నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ సెట్టు అందరిని ఆకర్షిస్తోంది. ఈ దసరా సెలవుల్లో ఎగ్జిబిషన్ను తిలకించాలని ఎమ్మెల్యే ద్వారంపూడి, ఎమ్మెల్సీ పద్మశ్రీలు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భాను శివప్రసాద్, మాజీ కార్పొరేటర్ రోకళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు నివాళులు

విశాలాంధ్ర - తాళ్లపూడి : పోలీస్ వ్యవస్థ కారణంగానే సమాజం లో ప్రజలు ధైర్యం గా జీవిస్తున్నారని తాళ్ళపూడి ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తాళ్ళపూడి బస్టాండ్ లో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. తాళ్ళపూడి పోలీస్ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎస్సై రమణ మాట్లాడుతూ, పోలీస్ ఉద్యోగం కత్తిమీద సాము లాంటిదని, ఉద్యోగ రీత్యా కుటుంబాలను సైతం వదిలి, ఎంతో మంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని పేర్కొంటూ, వారికి ఘన నివాళి అర్పించారు.

పోలీసుల త్యాగం వెలకట్టలేనిది

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

విశాలాంధ్ర - అమలాపురం : పోలీసుల త్యాగం వెలకట్టలేనిది అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు మంత్రి విశ్వరూప్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ ఎస్ శ్రీధర్ తో కలిసి ఘన నివాళులు అర్పించారు. శనివారం ఉదయం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు నివాళులు అర్పించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్, పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి అడిషనల్ ఎస్పీ ఖాదర్బాషా, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా మంత్రి పినిపే విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లా పోలీసుల వందనం స్వీకరించారు. తర్వాత అమరవీరుల పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అతిథులు మాట్లాడారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ 1959, లడక్ ప్రాంతంలోని హాట్ స్ప్రింగ్స్ వద్ద దేశ సరిహద్దును పరిరక్షిస్తున్న భారతదేశ పోలీసుల మీద చైనా బలగాలు చేసిన దాడిలో పది మంది పోలీసులు దుర్మరణం పాలయ్యారని నాటి నుంచి విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ : 1959 అక్టోబర్ 21న లడక్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద గస్తీ కాస్తున్న భారతదేశ పోలీసుల మీద చైనా బలగాలు చేసిన కాల్పులలో పదిమంది పోలీసులు మరణించారని వీరి జ్ఞాపకార్థం మరియు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ మాట్లాడుతూ పోలీసు యూనిఫామ్ ధరించిన ప్రతి వ్యక్తి కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఈ రోజును స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విధి నిర్వహణలో ప్రాణాలు విడిచిన ముగ్గురు పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సఖినేటిపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ప్రాణాలు విడిచిన విఎస్ సాయి బాబా కుటుంబ సభ్యులకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం పోలీసుల అమరవీరుల దినోత్సవ సందర్భంగా పోలీసులు నిర్వహిస్తున్న ర్యాలీనీ జెండా ఊపి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు.

సాయిధ దళాలు, పోలీసుల సంరక్షణ వలనే మనమంతా సురక్షితంగా జీవిస్తున్నాం

- కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగాగీత

విశాలాంధ్ర - కాకినాడ : సాయిధ దళాలు, పోలీసుల సంరక్షణ వలననే మనమంతా సురక్షితంగా జీవిస్తున్నామని, విధి నిర్వహణలో అశువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగాగీత పేర్కొన్నారు. శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కాకినాడ పాత జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా, ఎస్‌పీ ఎస్ సతీష్ కుమార్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ గ్రామీణం, పట్టణం, పిఠాపురం శాసనసభ్యులు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, పెండెం దొరబాబు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, అడిషనల్ ఎస్‌పీ పి శ్రీనివాస్, ఎస్ఈబి అదనపు ఎస్పీ ప్రేమ్ కాజల్, తదితరులు పుష్పగుచ్ఛాలు ఉంచి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వంగాగీత మాట్లాడుతూ నిత్యం మనకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. విధి నిర్వహణలో దురదృష్టవశాత్తు కొంతమంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని వీరందరి కుటుంబాలకు అండగా నిలవడం ద్వారా వారు చేసిన త్యాగాలకు రుణం తీర్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఎన్నో సవాళ్లు, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ పోలీసులు శాంతి భద్రతలను కాపాడటం వల్లే దేశ ప్రజలు నిశ్చింతగా, నిర్భయంతో జీవిస్తున్నారన్నారు. 1959, అక్టోబరు 21న ఇండో-టిబెటన్ సరిహద్దులో దేశ రక్షణ విధులు నిర్వహిస్తూ చైనా సైనికుల దాడిని వీరోచితంగా ఎదిరించి ప్రాణాలు కోల్పోయిన సీఆర్‌పీఎఫ్ పోలీస్ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశంలో ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహించు కుంటున్నట్లు తెలిపారు. పట్టుదల, ఓర్పు, సహనం, సాహసం, త్యాగాలకు మారుపేరుగా పోలీస్ దళాలు నిలుస్తున్నాయన్నారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ అసాంఘిక శక్తులను అరికట్టేందుకు పోలీసులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్నారన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై సీఎం మొండి వైఖరి

- ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం
- ఎస్టీయూ ఆక్రందన దీక్షలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

విశాలాంధ్ర - కాకినాడ : ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరి విడనాడాలని లేకుంటే రాబోయే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపు నిచ్చారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయుల బకాయిలను విడుదల చేయాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్‌టియు కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్‌టియు ఆక్రందన దీక్షలు జరిగాయి. దీనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ ఆర్జిత సెలవు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేస్తానని ఎన్నికల ముందు చెప్పిన వాగ్దానాన్ని జగన్మోహన్ రెడ్డి తుంగలో తొక్కి జిపిఎస్ అని ఉద్యోగులకు లాభం లేని స్కీం తీసుకొస్తున్నారని ఆయన విమర్శించారు. ఉద్యోగులకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించారని మధు విమర్శించారు. ఎస్‌టియు సీనియర్ నాయకులు పి.సుబ్బరాజు, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్త శ్రీనివాస్‌లు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఆర్జిత సెలవు భవిష్య నిధి బకాయిలు పిఎఫ్, డిఏ కరువు భత్యం 11వ పిఆర్సి బకాయిలు పెండింగ్లో ఉన్నాయని ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించలేదని వారి విమర్శించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉపాధ్యాయులను చూస్తుంటే భయమేస్తుందని ముఖ్యంగా ఎస్‌టియు పేరు వినగానే జగన్మోహన్ రెడ్డి హడల్ ఎత్తిపోతున్నారని వారు విమర్శించారు. ఇంకా ఈ దీక్షలో ఎస్టియు నాయకులు టీ సంపత్ కుమార్, యు శ్రీను, పి రామకృష్ణ, పాలికి సత్యనారాయణ, పి రామకృష్ణ, కే వెంకట్ తదితరులు ప్రసంగించారు.

పసలపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష తో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చున్నారు ఎంపీడీవో జి వి ఎస్ ఆర్ కె రాజు. శనివారం మండలంలోని పసలపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన జేఏఎస్ క్యాంపును ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా అత్యవసర వైద్య సేవలు, ఆపరేషన్లు అవసరమైన వారికి, ఆశ్రం, జిఎస్ఎల్ వంటి పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాజమండ్రి జిఎస్ఎల్ ఆసుపత్రి నుండి ప్రత్యేక వైద్యులు పరీక్షల నిమిత్తం విచ్చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జె సి ఎస్ మండల చైర్మన్ కఠారి సిద్ధార్థ రాజు, గ్రామ సర్పంచ్ కట్టా లక్ష్మి, ఎంపీటీసీ కట్టా వెంకటలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ షాజహాన్, పి ఎ సి ఎస్ సూర్యారావు పాలెం అధ్యక్షులు చామర్తి తమ్మి రాజు, వైసిపి నాయకులు కట్టా గోపాలకృష్ణ, దేవస్థానం చైర్మన్ అల్లూరి శ్రీనివాసు, అమ్మవారి దేవస్థానం చైర్మన్ గూనా అయ్యప్ప, మేకా రమణయ్య ఉన్నారు.

ఏసీ సోకుతో రూ.కోటి క్షవరం!

నిరుపయోగం (షోపీస్)గా మారిన అద్దాల బస్ షెల్టర్

విశాలాంధ్ర - కాకినాడ : వివేకానంద పార్కు వద్ద రూ.50లక్షలతో నిర్మించి అవార్డుల మెయింటినెన్స్ కోసం మరో రూ.50లక్షలు వెచ్చించిన స్మార్ట్ ఎసి అద్దాల బస్ షెల్టర్ 6నెలలుగా మూత బడిందని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. పైరేకులు రంధ్రాలు పడి సీలింగ్ ఊడి కరెంటులైన్లు తెగి ఎసిలు మాయమై మూడు షిఫ్టుల సెక్యూరిటీ లోపించి కొరగాని షో పీస్ అయ్యిందన్నారు. కూర్చునే వసతి లేక చీకటి ఇబ్బందులతో వర్షాలకు తలదాచుకునే దిక్కులేకుండా ఉందన్నారు. ఇక్కడి బీరక షణ్ముఖేశ్వరరావు బస్ షెల్టర్‌ను అనుచితంగా కరోనా లాక్ డౌన్‌లో ఆక్రమిత స్కేటింగ్ రింక్ విస్తరణ షెడ్ కోసం ట్రాఫిక్ సాకుతో బీరక షెల్టర్‌ను నేలమట్టం చేయించడం వలన ఇబ్బంది లొచ్చాయన్నారు. పార్కింగ్ లేక పోవడం వలన రింక్ షెడ్ వద్ద తీవ్ర ట్రాఫిక్ దుస్థితి ఏర్పడనుందన్నారు. రహదారిని ఇరుకుమయం చేసిన ప్రయోజన రహిత సైకిల్ ట్రాక్ షో కోసం 3లైట్ల జంక్షన్‌లోని క్రిష్ణ బస్ షెల్టర్‌ను కూడా తీసేసారన్నారు. నగరంలో పలు చోట్ల బస్ షెల్టర్లు లేని దుస్థితి ఎక్కువ య్యిందన్నారు. బస్సుల కోసం వేచి వుండి నీడ నిచ్చే వెసులుబాటు మినహా ఎసి మెహర్బానీని ఎవరూ కోరడం లేదన్నారు. షెల్టర్ల అవసరాలు గుర్తించి నిర్మించే ప్రణాళికతో వివేకానంద పార్క్ బస్ షెల్టర్ రిపేర్లు చేయించి ఓపెన్ బస్ షెల్టర్‌గా మార్చాలని కోరారు.

అమరవీరుల త్యాగాలు అజరామరం

- ఏలూరు రేంజ్ డీఐజీ జి.వి.జి అశోక్ కుమార్

విశాలాంధ్ర - ఏలూరు క్రైమ్: పోలీసు అమరవీరుల త్యాగాలు అజరామరం అని ఏలూరు రేంజి డిఐజి అశోక్ కుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పోలీసు అమరవీరుల స్మృతి దినం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఐజి జి వి జి అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్ డి.మేరీ ప్రశాంతి, జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ, వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ డి ఎఫ్ ఓ శివశంకర్ పాల్గొన్నారు. అతిథులకు పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా డిఐజి బిజివిజి అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీసు విధి నిర్వహణ శ్రమతో కూడుకున్నదని ఉద్యోగుల లాగా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమైనది కాదన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమన్నారు. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది, పోలీసులు అన్నారు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసుల కర్తవ్యం అన్నారు. అంతర్గత భద్రతను కాపాడే విధి నిర్వహణలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారని కొనియాడారు. జిల్లా ఎస్ పి డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులను మాత్రమే అన్నారు. అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబరు 21న పోలీసు అమరవీరుల స్మృతి జనం జరుపుకుంటున్నామని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా రావలసిన రాయితీలు, కారుణ్య నియామకాలు తక్షణం కల్పిస్తూ పోలీసు కుటుంబాలకు అండగా ఉంటున్నామని భరోసా కల్పించారు. అనంతరం పోలీసు రేట్ గ్రౌండ్ నుండి అమరవీరుల త్యాగాలను తెలియజేస్తూ ర్యాలీని డీఐజీ జి వి జి అశోక్ కుమార్, జిల్లా ఎస్ పి డి. మేరీ ప్రశాంతి, ఇతర అధికారులు జండా ఊపి ప్రారంభించారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

బడుగు బలహీన వర్గాల ఆరోగ్య పరిరక్షణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-దేవరపల్లి : బడుగు బలహీన వర్గాల ఆరోగ్య పరిరక్షణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. దేవరపల్లి మండలం ఎర్ర గూడెంలో శనివార జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు సర్పంచ్ భరత్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం 88 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది అని అన్నారు ప్రతి వ్యక్తి ఆరోగ్యం కోసం నిపుణులైన వైద్యులను పరీక్షలకు నియమించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంత భరత్ బాబు ఎంపీపీ కేవీకే దుర్గారావు రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నారాహరిశెట్టి రాజేంద్ర బాబు ఉప సర్పంచ్ దొరబాబు సొసైటీ అధ్యక్షురాలు నరహరిశెట్టి వైదేహి ఎంపీటీసీలు బొంత చినబాబు గంగవరపు రత్నావతి తాసిల్దార్ రామకృష్ణ ఎంపీడీవో కృష్ణంరాజు వైద్యులు హరిచందన్ నాగదేవి సాంబశివరావు వైసీపీ నేతలు పోతుల కనకరాజు కే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం ఆలయాల్లో పూజలు

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నుంచి త్వరగా విడుదల కావాలని, వారి ఆరోగ్యం బావుండాలని, వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని, ఎక్స్ మేయర్ & కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో కాకినాడ 4 వ డివిజన్ శ్రీ కలియుగ దేవం వెంకటేశ్వర్ స్వామీ ఆలయంలో అభిషేకము, కుంకుమ పూజలు చేయటమైనది. సుంకర పావని తిరుమల కుమార్ మాట్లాడుతూ నీతి నిజాయతీకీ మారు పేరైన మాజీ ముఖ్యమంత్రి 73 సం. వయస్సు వున్న చంద్రబాబు నాయుడుని 43 రోజులుగా వైసీపీ ప్రభుత్వం అక్రమ అరెస్టు చేసీ రిమాండ్‌లో ఉంచిందన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై పలు అనుమాలు వ్యక్తమవుతున్నాయి సుంకర పావని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతి, సత్య, కనకదుర్గ, వీర లక్ష్మి, అమ్మాజీ, కొండమ్మ, భాగ్యలక్ష్మి, రాజ్యం, సులోచన, అపాయమ్మ, సీత, రాఘవమ్మ, వరలక్ష్మి, మొదలగువారు పాల్గున్నారు.

పండుగల్లో దసరాకు ప్రత్యేకత స్థానం

ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర - అనపర్తి : హిందూ పండగలలో దసరాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని అదే విధంగా దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం శరన్నవరాత్రుల్లో భాగంగా రామవరం చెరువు వీధిలో దేవి అమ్మవారిని ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు. అనంతరం దుర్గమ్మ తల్లికి నిర్వహించిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి సుబ్బిరెడ్డి, పార్టీ మండల అధికార ప్రతినిధి నల్లమిల్లి వెంకటరెడ్డి, నల్లమిల్లి రాజు, కర్రి సురేంద్ర రెడ్డి, కర్రి గాంధీ రెడ్డి, నల్లమిల్లి సూర్రెడ్డి, పులగం అమ్మిరెడ్డి తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఆలమూరు : గుర్తు తెలియని వాహనం ఢీకొని రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శ్రీను నాయక్ తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆలమూరు మండలంలోని మూలస్థాన అగ్రహారం గ్రామానికి చెందిన అడపా మురళి వెంకటేశ్వర్లు(48) అనే వ్యక్తి ఉపాధి కోసం మండపేట మొబైల్ షాపులో పని చేసుకుంటున్నారని అయితే శుక్రవారం రాత్రి తన పనిని ముగించుకుని ఏపీ 05 డి 0441 నెంబరు గల ద్విచక్ర వాహనంపై రాజమహేంద్రవరం వైపు నుండి తన స్వగ్రామమైన మూలస్థాన అగ్రహారం చేరుకునే సమయంలో చొప్పెళ్ళ లాకులు వద్ద దొండకాయ మార్కెట్ సమీపంలో రాజమహేంద్రవరం వైపు నుండి వచ్చే ఏదో గుర్తు తెలియని వాహనం వెనుక నుండి బలంగా ఢీకొట్టగా వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు అన్నారు. ఈ మేరకు మృతుడి కుమారుడు మణికంత ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: VISAKHAPATNAM
DISPUTE No.03 of 2023

Between:
M/s. Usha Bala Chits Private Limited, Rep. by its Foreman/Assistant Manager (Legal) Sri Dhavaleswarapu Venkata Siva Prasad, S/o. late Subba Rao ...Disputant
And
Sri Neelam Venkata Ramesh & 6 others ...Opponents

NOTICE

To,
Opponent No.1: Sri Neelam Venkata Ramesh, S/o. N.V.Rama Rao, working as Design; Loco Pilot (Shunter), Port Station, S.C.Railway, Kakinada-53301.
Opponent No.2: Smt. Kandula Venkata Padma, W/o Sri Chalamaraju, D.No.32-2-17, Jonnada Street, Near Cinema Road, Kakinada.
Opponent No.3: Sri Amjuri Siva Ramakrishna, S/o. K. Venkata Ramana, D.No.30-7-38, Suryanarayanapuram, Near Port Railway Station, Kakinada.
Opponent No.4: Sri Neelam Satyavathi, W/o Sri.N. Venkata Ramana D.No.50-1-5, "A" beside HDFC ATM, Jagannaikpur, Kakinada.
Opponent No.5: Sri Kandula Raghava Kumar, S/o Sri Murali Krishna, R/at. D.No.2-40, Near Sriram Public School, Chidiga, Kakinada.
Opponent No.6: Sri Kandula Chalama Raju, S/o Sri K.Rama Rao, D.No.32-2-17, Jonnadavari Street, Near Cinema Road, Kakinada.
Opponent No.7: Sri Bura Ravi, S/o Sri Pothu Raju, R/at D.No.58-12-3/b, China Market, Jagannaikpur, Kakinada.

Take notice that, the above named disputant has instituted the above Dispute against you and others for recovery of the disputed claim is **Rs.3,73,764/-** (Rupees Three lakhs seventy three thousand seven hundred and sixty four only). You are hereby summoned to appear before the Deputy Registrar of Chits/Arbitrator, 6th Floor, Udyogabhavan, VMRDA Complex (VUDA), Siripuram Junction, Visakhapatnam in person or through by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **02-11-2023 at 11:00 A.M.** In default of your appearance on that day the Dispute will be heard and determined in your absence basing on the material available with the Deputy Registrar of Chits/Arbitrator

U.S.V. PRASAD & P. SUKUMAR RAO
Advocates, Visakhapatnam.

IN THE COURT OF THE 1ST ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA
I.P. No. 24/2023

Between :
CHAVVAKULA UMAMAHESWAR ...Petitioner
and
1) VANAPALLI MURALI
S/o. Venkata Ramana, D.No. 12-11-60, 4th Cross Street, Tummalova, Rajamahendravaram, East Godavari District.
2) VANAPALLI PARVATHI
W/o. Vanapalli Murali, D.No. 12-11-60, 4th Cross Street, Tummalova, Rajamahendravaram, East Godavari District.
3) BIKKINA VARALAKSHMI
W/o. Bikkina Satya Vyasa Bhagavan D.No. 2-55, Peda Ramalayam Veedhi, Vadlamuru, Peddapuram Mandal, Kakinada District. ...Respondents

పై నెంబరు కేసులో 1 to 2 రెస్పాండెంట్లు Insolvent Declare చేయించమని ది. 06-03-2023 దస్తావేజు నెం. 1448/2023 సామర్లకోట సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో 1వ రెస్పాండెంటు అయిన వానపల్లి మురళీ గారు బిక్కిన వరలక్ష్మి గారి పేరున వ్రాసిన క్రియ దస్తావేజు Null & Void అని Declare చేసి, సదరు దస్తావేజు రద్దు చెయ్యమని వగైరాల పరిహారములతో దాఖలు చేసిన కేసు **ది. 02-11-2023 తేదీకి** వాయిదా అయి ఉన్నది. ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయముగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరాలు తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతము కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్-రిజిస్ట్రారులో చేరిన సామర్లకోట మున్సిపాలిటీకి చెందినటువంటి భీమవరం గ్రామం తాలూకు సర్వే నెం. 3/2ఎ రు చిన్నవీధిలోని నెం. 12రు వార్డులోని సామర్లకోట మున్సిపల్ డో.నెం. 12-6-108రు, అసెస్మెంటు నెం. 1066003857రు గల గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోరు గల ఆర్.సి.సి. మేడ ఇల్లు యిందుకు సంబంధించినటువంటి 110 చ॥గ॥లు లేక 91.96 చ॥మీ॥లు స్థలమునకు కొలతలు, హద్దులు వివరం: **తూర్పు:** అ. 39.0 అం.లు - సిద్దనాతి అప్పారావు గారి తాలూకు యింటి గోడ; **పడమర:** అ. 39.0 అం.లు - సానిపిని అబ్బాయి గారి తాలూకు దొడ్డి గోడ; **ఉత్తరం:** అ. 25.4 అం.లు - ఈ ఆస్తిలోనికి నడిచివెళ్ళే దారి మార్గం; **దక్షిణం:** అ. 25.4 అం.లు - రాజనాల చిన్న బుల్లి గారి తాలూకు స్థలం.

సదరు హద్దుల మధ్యస్థమైన 110 చ॥గ॥ల స్థలమున్నూ, అందలి గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్లు గల ఆర్.సి.సి. మేడ ఇల్లు, యీ ఇంటికి ఉన్నటువంటి తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, పై కప్పు అల్మారాలు, నెం. 2287, 11391రుగల ఎలక్ట్రికల్ సర్వీసులు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, కుళాయిన్నీ యిందలి మామూలు మార్గములు, నీటి వసరులు సమస్త ఈజిమెంటు హక్కులు వగైరాలుతో సహాయున్నూ.

పి. మంజుల
పిటీషనర్ తరపు అడ్వకేట్
కాకినాడ. సెల్: 81214 90218
కాకినాడ.
ది.21-10-2023

రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు

విశాలాంధ్ర-దేవరపల్లి : రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు స్పష్టం చేశారు దేవరపల్లి మండలం ఎర్నగూడెంలో శనివారం నాడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయిన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ దళారీ వ్యవస్థ నుండి రైతులను కాపాడటానికి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుంది అన్నారు ప్రతి రైతు ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు గోనెసంచులు రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా తేమ శాతం కొలిచే యంత్రాన్ని ఎమ్మెల్యే తలారి పరిశీలించారు. ఈ కార్యక్రమంల సర్పంచ్ బొంత భరత్ బాబు సొసైటీ అధ్యక్షురాలు నరహరశెట్టి వైదేహి సొసైటీ కార్యదర్శి మండ పెద్దబాబు సర్పంచ్ బొంత భరత్ బాబు ఎంపీపీ కెవికె దుర్గారావు గోపాలపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నరహరిశెట్టి రాజేంద్ర బాబు సొసైటీ డైరెక్టర్ వీర్రాజు చిటికెన శ్రీనివాస్ తాసిల్దార్ రామకృష్ణ ఎంపీడీవో కృష్ణంరాజు పోతుల కనకరాజు కే రాంబాబు ఉపసర్పంచ్ దొరబాబు తదితరులు పాల్గొన్నారు

'చదవటం మాకిష్టం'

విశాలాంధ్ర - కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో దసరా సెలవులలో పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో చివరి రోజున 21 శనివారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని చక్కని చిత్రములను గీయడం జరిగింది. ఈ సందర్భంగా లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 21వ తేదీ వరకు కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన చదవటం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులకు కథలు చెప్పడం, కథలు చదవడం, డ్రాయింగ్ తదితర అంశములలో శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ టీ జయ, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడుగా కొండేటి ఈశ్వర్ గౌడ్

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా యువ మోర్చా అధ్యక్షుడిగా కొండేటి ఈశ్వర్ గౌడ్‌ని నియమిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు యాళ్ళ దొరబాబు తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారని ఈశ్వర్ గౌడ్ తెలిపారు. ఈశ్వర్ గౌడ్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి అధిక సంఖ్యలో రావాలని దానికి అనుగుణంగా కార్యక్రమాలు చేపడతామని హిందూ దేవాలయాలపై దాడులు, గో అక్రమ రవాణాను అడ్డుకుంటామని తెలియజేశారు.

అన్నవరప్పాడు వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ

విశాలాంధ్ర - పెరవలి : మండలంలో గల అన్నవరప్పాడు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం భక్తులు పోటెత్తారు. దసరా సెలవులు ప్రారంభం కావడంతో తెల్లవారు జామున నాలుగు గంటల నుండి భక్తులు పిల్లలతో కలిసి స్వామివారి ఆలయానికి తరలి వచ్చారు. స్వామి వారి అభిషేకం అనంతరం భక్తుల దర్శనానికి అనుమతిచ్చారు. సుమారు 4000 మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారని స్వామివారి సన్నిధిలో ఈరోజు అన్నదానానికి అన్నవరప్పాడు వాస్తవ్యులుదుర్గా వెంకట సత్యనారాయణ శ్రీమతి లక్ష్మీ జ్యోతి దంపతులు సహకరించారని ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీసభ్యులు నిర్వహించారు.

సీఈఓ రవికి ఇంటర్నేషనల్ అవార్డు

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్ళపూడి కి చెందిన గుడ్ షెపర్డ్ సేవా సంఘం ఫౌండర్ మరియు సి ఇ ఒ రవికి అత్యుత్తమ ఇంటర్నే షనల్ అవార్డు లభించింది. సంస్థ ద్వారా చేపట్టిన అనేక దైవ కార్యక్రమాలు, పేద వారికి సేవా కార్యక్రమాలకు గాను ఢిల్లీ తెలుగు కళా ధర్బార్ ద్వారా ఈ అవార్డును రవి అందుకున్నారు. ఈ సంస్థ గత 14 సంవత్సరాలు నుండి సహాయ సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. ఈ విషయాన్ని గమనించి అవార్డు అందించారని జి.రవీంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు కళాదర్బార్ తరుపున ముఖ్య అతిథులు విచ్చేసిన గౌరవనీయమైన అధికారులు, నాయకులు, పెద్దల ద్వారా అవార్డు అందుకోవడం ఆనందాన్ని కలిగించిందని, సేవ కార్యక్రమాలు చేపట్టడం పై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ఆపదలో ఉన్నవానికి సహాయం అందించటం అందరి కనీస బాధ్యత అన్నారు. రవీంద్ర కు అవార్డు రావటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

విద్యుత్ మరమ్మతులకు ప్రజలు సహకరించాలి

విశాలాంధ్ర - శంఖవరం : శంఖవరం మండలం మండపం, శంఖవరం గ్రామాలలో విద్యుత్తు పనులు జరుగుతున్నాయని వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని శంఖవరం ఎలక్ట్రికల్ ఇంచార్జ్ ఏఈ కుమార్ తెలిపారు. గత వారం రోజులు నుండి మండపం శంఖవరం గ్రామాలలో 11 కెవి విద్యుత్ స్తంభాలు వంగిపోవడం వేలాడిన వైర్లను బిగించడం వంటి పనులు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, ఎంపిపి పర్వత రాజబాబు ఆదేశాల మేరకు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఈ పనులన్నీ సకాలంలో జరగాలంటే స్థానిక ప్రజాప్రతినిధులు వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొండుకుదురు మీదుగా కాకినాడ బస్సు సర్వీసు ప్రారంభించిన మంత్రి విశ్వరూప్

విశాలాంధ్ర - అయినవిల్లి : రావులపాలెం నుండి ముక్తేశ్వరం, కొండుకుదురు, ముమ్మిడివరం మీదుగా కాకినాడ వెళ్ళే ఆర్టీసీ బస్సు సర్వీసును రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు శనివారం ముక్తేశ్వరం సెంటర్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు ఆర్టీసీ డిఎం సత్యనారాయణమూర్తి మండల వైసిపి అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్, వాసంశెట్టి తాతాజీ దేవస్థానం చైర్మన్ గుత్తుల నాగబాబు, కుడుపూడి రామకృష్ణ, అంకం వీర్రాజు సర్పంచ్‌లు వారా జయ సావిత్రి, మేడిశెట్టి ఉషారాణి శ్రీనివాస్, కాశి వీర వెంకట సత్యనారాయణ, బొక్కా కామేశ్వరరావు, కుసుమ లిల్లీ మంగేష్కర్, బొంతు మణి శ్రీనివాస్, పంబల కుమారి గోపి కోనే సునీత సుబ్బలక్ష్మి శేఖర్, ఎంపీటీసీలు యాడ్ల కిరణ్ బాబు, గుత్తుల శ్రీరామ్మూర్తి, కాకిలేటి శ్రీనివాస్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సర్వీసు కోసం కృషి చేసిన జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావును పలువురు అభినందించారు.

ప్రజల ఆరోగ్యంపై సీఎం జగన్‌కు ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - జగ్గంపేట : సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రటరీ ఒమ్మి రఘురామ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట సచివాలయం 2 పరిధిలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందించాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామాలకు వైద్యులను పంపిస్తున్న ఘనత సీఎం జగన్ దేనన్నారు.

ఘనంగా శరన్నవరాత్రి సంబరాలు

- ఎమ్మెల్సీ తోట చేతుల మీదుగా ప్రారంభం
- జబర్దస్త్ నటి వర్ష హల్ చల్
- ఆకట్టుకున్న పలు నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర - మండపేట : శ్రీ దేవీ శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని అమ్మవారి ఉత్సవాలు మండపేట వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. శరన్నవరాత్రి మొదలు నేటి వరకూ పట్టణంలోని పలు వీధుల్లో కొలువు తీరిన దుర్గమ్మలకు ప్రజలంతా అనేక పూజలు హోమాలు వ్రతాలు నోచి తమ కోర్కెలు తీర్చమని వేడుకుంటున్నారు. కొండపల్లి వారి వీధి, నాయుళ్ల గుడి, కలువపువ్వు సెంటర్ దుర్గమ్మ, సత్తి వారి దుర్గమ్మ, పాటిమీద దుర్గమ్మలు నిత్యం విశేష పూజలు అందుకుంటూ భక్తులకు రోజూ వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం 24వ వార్డు సైధిల్ పేటలో వరాలు కురిపించే దేవతగా సత్తి వారి ఇంట వెలిసిన విజయదుర్గ అమ్మవారి 9 వార్షికోత్సవ వేడుకలు సత్తి వెంకన్న ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కార్యక్రమానికి విచ్చేసి ఉత్సవాన్ని ప్రారంభించారు. తొలుత ఆయన విజయ దుర్గమ్మను దర్శించుకుని పూజలు నిర్వహించారు. టెంకాయలు కొట్టి అమ్మ వారికి సమర్పించి తల్లి అనుగ్రహానికి పాత్రులయ్యారు. అలాగే పట్టణ వనిత జబర్దస్త్ షోలో బుల్లితెర నటిగా పేరు తెచ్చుకున్న వర్ష అమ్మ వారిని దర్శించుకోవడానికి హైదరాబాద్ నుంచి మండపేట విచ్చేశారు. సైధిల్ పేట సత్తి వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన సంబరాల్లో వర్ష పాల్గొని హల్ చల్ చేశారు. తొలుత ఆమె అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం జై బజరంగ్ బల్ నృత్య ప్రదర్శనను కర్పూరం వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అనేక రకాల ప్రదర్శనలు వీక్షించడానికి పట్టణం నలు మూలల నుంచి జనం తరలి వెళ్లారు. గరగ నృత్యాలు, తీన్ మార్ డప్పులు, శక్తి వేషాలు వంటి ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. అలాగే గారడీ పాలతోడు నుంచి వచ్చిన గారడీ బృందం చేసిన గారడీ ప్రదర్శనకు గుజ్ బమ్స్ లేచాయి. శ్రీ కనక మహాలక్ష్మి ఈవెంట్స్ తరపున చొప్పెళ్ల నుంచి వచ్చిన కళాకారులు చేసిన గోపాల గోపాల నృత్య ప్రదర్శన అందరినీ కట్టి పడేసింది. వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగతాయారు, బీబీ నాంచారిల వేష ధారణల్లో స్వామి వారిని లాలిస్తూ చేసిన నృత్య ప్రదర్శనను తిలకించిన మహిళలు, చిన్నారులు, భవానీలు మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు సత్తి వెంకన్న మాట్లాడుతూ అమ్మ వారి ఉత్సవాలు జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తల్లిని నమ్ముకున్న వారికి అష్ట కష్టాలు తీరుతున్నాయని అందుచేత ఇక్కడ వెలిసిన విజయదుర్గమ్మ స్వచ్ఛమైన దేవతగా పట్టణంలో భక్తుల నీరాజనాలు అందుకుంటోందఅన్నారు. 9వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. సంబరాన్ని సైధిల్ పేట లో ఉన్న నాలుగు వీధుల్లో జరిపించి అనంతరం పట్టణంలోని మెయిన్ రోడ్డు, వల్లూరి వారి వీధి, గొల్లపుంత, కేపీ రోడ్డు మీదుగా పెద్ద కాలువ వరకూ నిర్వహిస్తామని చెప్పారు. కమిటీ సభ్యులు తనుకు అశోక్, అన్యం ప్రసాద్, గణేశ్, కోళ్ల శ్రీనివాస్, అడబాల వీరబాబు, పాలతోడు శ్రీను, జగతా రఘు వీర్ తదితరులు సంబరం వెంట వుండి ముందుకు నడిపించారు.

భక్త జనసంద్రంలో వాడపల్లి దివ్య క్షేత్రం

ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య ఊహించని రీతిలో పెరుగుతోంది. ప్రతి శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలిరావడం తెలిసిన విషయమే. అయితే ఏడు శనివారాల వాడపల్లి వెంకన్న దర్శనం. ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడి విశ్వవ్యాప్తం కావడంతో ఇటీవలి కాలంలో శనివారం వస్తున్న భక్తుల సంఖ్య భారీ స్థాయిలో ఉంటోంది. తెల్లవారుజామున అర్చకులు స్వామి వారికి తొలి హారతి సమర్పించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. దేవస్థానం చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసారు. భక్తులకు ప్రసాద వితరణ, భారీగా అన్న దానం చేసారు. శనివారం రోజున ప్రత్యేక దర్శనం ద్వారా ఆదాయం రు.6,63,200/-, అన్నప్రసాద విరాళం ఆదాయం రు.1,80,305/-, సేవలు వల్ల ఆదాయం రు. 36,700/-, లడ్డూ విక్రయిం రు.5,34,750/-, విరాళములు ద్వారా ఆదాయం రు. 3,196/-, ఆన్లైన్ ద్వారా ఆదాయం రు.8,16,232/-, వెరసి రు.22,34,383/-లు ఆదాయం వచ్చినది అని ఆలయ ఈఓ సత్యనారాయణరాజు తెలిపారు.

నిరుపేదలకు రక్ష జగనన్న సురక్ష

విశాలాంధ్ర - గండేపల్లి : గ్రామాల్లోని నిరుపేదలకు అనారోగ్యం రాకుండా చూసేందుకు వ్యాధి తీవ్రతను గుర్తించి సంబంధిత ఆసుపత్రులకు సిఫార్సు చేసి ఉచితంగా వైద్యాన్ని అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గండేపల్లి మండలం మల్లేపల్లిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వైద్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను, అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, వైయస్ ఎంపీపీ బిట్రా వెంకటలక్ష్మి రమణ, సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు, ఉప సర్పంచ్ దొమ్మా శ్రీను, సొసైటీ అధ్యక్షులు బిట్రా గిరిబాబు, ఎంపీటీసీ బత్తుల వరలక్ష్మి వీరబాబు, ఎంపీడీవో వెంకట రామన్, ఈఓపిఆర్డి మూర్తి, కార్యదర్శి కట్టా చంద్రశేఖర్, మెడికల్ ఆఫీసర్‌లు సౌమ్య, నరేష్, ఎమ్ఎల్ హెచ్‌పిలు అనిత, జయలక్ష్మి, ఏఎన్ఎంలు శైలజ, ప్రసన్న, వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష రోగులకు రక్ష

విశాలాంధ్ర - కరప : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు. కరప మండలం ఉప్పలంక్క గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొమ్మిడి నాయోమి సతీష్, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జడ్పిటిసి యాళ్ళ సుబ్బారావు, ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు, ఎంపీడీవో కే అప్పారావు, తాసిల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు, డాక్టర్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 335 మందికి 621రకాల వివిధ టెస్టులు చేసి వారికి మందులు అందజేశామని. అలాగే అందులో 134 మందికి కంటి పరీక్షలు జరిపించామని డాక్టర్ శ్రీనివాస నాయక్ తెలిపారు, ఎంపీటీసీ కే కామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సెంక బత్తుల కనక నాగేంద్ర కుమార్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పాలిట 'సంజీవని' ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - సామర్లకోట : రాష్ట్రంలో ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఒక "సంజీవని"గా ఉపయోగపడుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వైయస్సార్సీపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జి దవులూరి దొరబాబు అన్నారు. సామర్లకోట మండలం పి వేమవరం గ్రామంలో జెడ్పిటిసి ఎలిశెట్టి అమృత నరేష్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు కేవలం సంక్షేమ పథకాలు అందించడంతో పాటు వారి సంపూర్ణ ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్య సురక్ష కిట్టులను హౌసింగ్ చైర్మన్ దొరబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు ఎలిశెట్టి నరేష్, ఎలిశెట్టి భీమన్న దొర, గ్రామ సర్పంచి ఎలిశెట్టి నూకరత్నం, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

విశాలాంధ్ర - ఆలమూరు : నిరంతరం విధి నిర్వహణలో దేశాన్ని కాపాడేవారు సైనికులు అయితే, అంతర్గత శక్తుల నుంచి ప్రజలను కాపాడి వారి ధన, ప్రాణాలకు భద్రత కల్పించేది పోలీసులని ఎస్సై శ్రీను నాయక్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరులో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద శనివారం పోలస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పోలీస్ అమరవీరులకు జోహార్ అనే నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించుకుంటామన్నారు. ప్రజాశ్రేయస్సు, శాంతి భద్రతలే లక్ష్యంగా పోలీసులు ముందుకు వెళుతున్నారన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారన్నారు.

న్యాయమూర్తులకు, న్యాయశాఖ సిబ్బందికి వైద్య పరీక్షలు...

విశాలాంధ్ర భీమవరం: భీమవరం 3వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి.శ్రీసత్యా దేవి పర్యవేక్షణలో న్యాయమూర్తులకు, న్యాయశాఖ సిబ్బందికి న్యాయవాదులకు జిల్లా వైద్యాధికారి ఆదేశాలమేరకు బలుసుమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా దుర్గ నేతృత్వంలో ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. పని ఒత్తిడి భారంతో హాస్పిటల్‌కు వెళ్ళే సమయ కుదరక ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తున్న ఉద్యోగులకు కోర్ట్ ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, బి.పి, షుగర్, హిమోగ్లోబిన్ శాతం వంటి పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మెడిసిన్ అందజేసినట్లు 3వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. శ్రీసత్యా దేవి పత్రికలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బి. అప్పల స్వామి, ఎ. పవన్ కుమార్, జి. సురేష్ బాబు, డి. ధన రాజు న్యాయవాదులు పాల్గొన్నారు.

నేర ప్రవృత్తిని వీడాలి

విశాలాంధ్ర భీమవరం: నేర ప్రవృత్తిని విడనాడాలని 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి ధనరాజు కోరారు. ప్రత్యేక ఉప కారాగారం తనిఖీ చేసిన 2వ అధనపు జూనియర్ సివిల్ జడ్జి,డి. ధన రాజు శనివారం భీమవరం 2వ అధనపు జూనియర్ సివిల్ జడ్జి డి. ధన రాజు స్థానిక ప్రత్యేక కారాగారాన్ని తనిఖీ చేశారు. ప్రతి ముద్దాయి సత్ ప్రవర్తన కలిగి ఉండి, నేర ప్రవృత్తి ని విడనాడాలన్నారు. క్షణికావేశంలో చేసే తప్పు వల్ల, కుటుంబ సభ్యులకు, సమాజానికి దూరంగా ఉండవలసివస్తుంది. జైల్ ప్రాంగణంలో ఆరోగ్యం దృష్ట్యా ఏదైనా ఇబ్బంది ఉంటే న్యాయ సేవాధికార సంస్థ ద్వారా తెలపాలని సూచనలిచ్చారు.లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బి. సురేష్ కుమార్, జైల్ విజిటింగ్ లాయర్ పి. అంబేద్కర్, పి. ఎల్.వి శ్రీలక్ష్మి,, ప్రత్యేక ఉప కారాగారం ఇంఛార్జి పర్యవేక్షణ అధికారి జి. కుమార్ స్వామి పాల్గొన్నారు.

హార్టీకల్చరల్ బిఎస్సీ కోర్సులో ప్రవేశాలకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : డాక్టర్ వై.యస్. ఆర్. హార్టీకల్చరల్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హార్టీ సెట్ 2023లో వచ్చిన ర్యాంక్ ఆధారంగా విద్యార్థులకు శనివారం వెంకట్రామన్న గూడెంలోని యూనివర్శిటీ పరిపాలన భవనంలో హార్టీకల్చర్ బిఎస్సీ కోర్సులో ప్రవేశం పొందేందుకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ప్రక్రియను పరిశీలించిన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ టి.జానకిరామ్ మాట్లాడుతూ హార్టీకల్చరల్ కోర్సుతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

నిందితులు సత్ ప్రవర్తన కలిగి ఉండాలి

-భీమవరం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ధనరాజు

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి. ధనరాజు ప్రత్యేక ఉప కారాగారాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ముద్దాయి సత్ ప్రవర్తన కలిగి ఉండి, నేర ప్రవృత్తి ని విడనాడాలన్నారు. క్షణికావేశంలో చేసే తప్పు వల్ల, కుటుంబ సభ్యులకు, సమాజానికి దూరంగా ఉండవలసివస్తుందని గుర్తు చేశారు. జైలు ప్రాంగణంలో ఆరోగ్యం దృష్ట్యా ఏదైనా ఇబ్బంది ఉంటే న్యాయ సేవాధికార సంస్థ ద్వారా తెలపాలని ఆయన సూచనలిచ్చారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బి. సురేష్ కుమార్, జైల్ విజిటింగ్ లాయర్ పి. అంబేద్కర్, పి.ఎల్.వి శ్రీ లక్ష్మి,, ప్రత్యేక ఉప కారాగారం ఇంఛార్జి పర్యవేక్షణ అధికారి జి.కుమార్ స్వామి, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జంగారెడ్డిగూడెం డివిప్ఓ ఎం డి రజావుల్లా తెలిపారు. బొర్రంపాలెం గ్రామంలో వైద్య సిబ్బంది శనివారం ఇంటింటా సర్వే నిర్వహించి 8మందికి సాధారణ జ్వరాలు వున్నట్లు గుర్తించి మందులు పంపిణీ చేయడంతో పాటు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రత పాటించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం విస్తరణ అధికారి రాంప్రసాద్, చింతలపూడి సబ్ యూనిట్ అధికారి ప్రసాద్, వైద్యులు ఆంజనేయులు, ఇమామ్ బీ,పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ కృష్ణ పాల్గొన్నారు.

గుర్రంపాలెంలో బోనాలు సమర్పించిన మహిళలు

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని గుర్రంపాలెంలో శనివారం బోనాలు ఎత్తుకున్న మహిళలతో రోడ్లు నిండిపోయాయి. ఉదయం నుండి మహిళలు బోనాలు ఎత్తుకొని దేవిసెంటర్ నుండి మేళా తాళాలతో వేదమంత్రాలతో, కోలాట నృత్యాల మధ్య మహిళ భక్తులు బోనాలను నెత్తిన పెట్టుకొని గ్రామంలో తిరిగారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మికత చోటు చేసుకుంది. దసరా సందర్భంగా ప్రతి ఏడాది అమ్మవారి మండపం ఏర్పరిచి, 9 రోజులు అమ్మవారిని పూజిస్తున్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది ఆలయ కమిటీ సభ్యులు అధ్వర్యంలో మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని వెళ్ళి అమ్మవారికి సమర్పించారు.

జనసేన నాయకుడు గొలకోటి వెంకటేశ్వరరావు ఆకస్మిక మృతి

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొలకోటి వెంకటేశ్వరరావు (వెంకన్న బాబు) బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆకస్మికంగా మృతి చెందారు. సిహెచ్ గున్నేపల్లికి చెందిన వెంకటేశ్వరరావు పార్టీలో కీలకంగా పనిచేస్తున్నారని నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియ చేస్తున్నామన్నారు. ఆయన మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, సంతాపం తెలియజేశారు.

న్యూ లైఫ్ ఎమర్జెన్సీ హాస్పిటల్లో అధునాతన వైద్యం

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాబ్జి

విశాలాంధ్ర -పాలకొల్లు: పాలకొల్లు న్యూ లైఫ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ లో ప్రముఖ వైద్యులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకొల్లు వంటి చిన్న పట్టణంలో మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స ను పాలకొల్లు న్యూ లైఫ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ లో అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్రాంత రోగులకు అదృష్టం అన్నారు. గతంలో ఈ వైద్యానికి ప్రముఖ నగరాలలో హైదరాబాదు, కాకినాడ, చెన్నై, వైజాగ్ వంటి ప్రదేశాలకు వెళ్లవలసి వచ్చేదని దీనివల్ల పేద మధ్యతరగతి వారు ఆర్థికంగా ఇబ్బంది పడేవారని, అటువంటి వారిని దృష్టిలో పెట్టుకుని పాలకొల్లు న్యూ లైఫ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ యాజమాన్యం నిష్ణాతులైన వైద్యులచే అధునాతన పరికరాలతో నూతన వైద్య విధానంలో శస్త్ర చికిత్సలు అందిస్తున్నారని డాక్టర్ బాబ్జి అన్నారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిషన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అధునాతన వైద్య పరికరాలతో ఖండపై ఏ విధమైన ఒత్తిడి లేకుండా నొప్పి లేకుండా మోకాలు మార్పిడి ఆపరేషన్ చేసే అధునాతన పద్ధతి ద్వారా చికిత్స చేస్తున్నామని అన్నారు. పాలకొల్లుకు చెందిన సోమిశెట్టి నాగమణి అనే రోగికి మోకాళ్ళ మార్పిడి ఆపరేషన్ చేసి మరుసటి రోజున నడిచే విధంగా ఆపరేషన్ సక్సెస్ కావడం పై పలువురు ఆనందం వ్యక్తం చేశారు. హాస్పిటల్ చైర్మన్ తటవర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ హాస్పిటల్ నష్టాలతో నడుస్తున్న సేవే మార్గంగా ఎన్నుకుని సూపర్ స్పెషలిస్టులను తమ హాస్పిటల్ నందు నియమించి,వైద్య సేవలు అందిస్తున్నామని రాబోయే రోజుల్లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. న్యూ లైఫ్ హాస్పిటల్ నందు ఎం.డి .జనరల్ మెడిసిన్ గా డాక్టర్ లక్ష్మీపతి రాజు, గైనకాలజిస్ట్ గా డాక్టర్ రాఘవి, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ పవన్ వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అద్దాల వాసుదేవరావు, తెలనాకుల సురేష్ బాబు, తటవర్తి శారదా దేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థన శక్తి మనిషికి నూతన బలాన్ని ఇస్తుంది

- పాస్టర్ అక్షయ్

విశాలాంధ్ర ఉండి: ప్రార్థన శక్తి మనిషికి నూతన బలాన్ని ఇస్తుందని పాస్టర్ అక్షయ్ అన్నారు. శనివారం ఉండి మండలం చిన్నపుల్లేరు శివారు తల్లమ్మ చెరువు గ్రామంలో సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపవాస ప్రార్థన కూడికలు ముగింపు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ అక్షయ్ పాల్గొని దైవ సందేశం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషులు దేవుని యందు భయభక్తులు కలిగి ప్రార్థన జీవితం కలిగి ఉండాలని మనుషుల ప్రార్థనలను అడ్డుకోవడానికి సాతాను ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ప్రార్థన శక్తితోనే సాతాను జయించగలుగుతారని వారు అన్నారు. అనంతరం సీసలి పారిస్ పాస్టర్ సాల్మన్ రాజు, సంఘ సీఆర్ న్యూటన్, మాజీ సర్పంచ్ రంప సొలురాజు ఆధ్వర్యంలో సంఘ పెద్దలు దండ వెంకటరత్నం ,నక్క యేసయ్య, నీతిపూడి నాగభూషణం ,గోడి సుధాకర్, ముగ్గుల్ల సామేలు,విప్పర్తి అలెగ్జాండర్ తదితర పెద్దల సమక్షంలో పాస్టర్ అక్షయను శాలువా కప్పి ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘస్తులు యూత్ , సండే స్కూల్ , స్త్రీల సమాజం సభ్యులు పాల్గొన్నారు.

పంటలపై నర్షాభావ పరిస్థితుల ప్రభావం

- చేపట్టవలసిన చర్యలపై శాస్త్రవేత్తలతో సమావేశం

విశాలాంధ్ర ఏలూరు: పంటలపై వర్షాభావ పరిస్థితుల ప్రభావం-చేపట్టవలసిన తగు చర్యలపై వ్యవసాయ శాస్త్రవేత్తలతో ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి వారి కార్యాలయంలో శనివారం ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు, ఏలూరు జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులతో వర్క్ షాప్ నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై.రామకృష్ణ తెలిపారు.ఈ సమావేశంలో గోదావరి మండలం , సహ పరిశోధనా సంచాలకులు డా. యం. భరత లక్ష్మి, కె.మోహన రావు, ప్రధాన శాస్త్రవేత్త , అధిపతి, వ్యవసాయపరిశోధనా స్థానం, విజయరాయి పాల్గొనగా,ఏలూరు ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, కో ఆర్డినేటర్ డా. టి. సుజాత అధ్యక్షత వహించారు.ఈ కార్యసాధనలో పంట పరిస్థితులు, వాతావరణ పరిస్థితులను, చీడ పీడల స్థితులపై చర్చించుట, ప్రస్తుతం ఉన్న వర్షా భావ పరిస్థితులలో వివిధ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి రామక్రిష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో మారుటేరు, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు, విజయరాయి ఏ ఆర్ ఎస్, ఏలూరు డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

మండవల్లి గ్రామాభివృద్ధికి చర్యలు చేపడతాం

విశాలాంధ్ర-మండవల్లి: గ్రామసభ ద్వారా మండవల్లి గ్రామ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీరామదుర్గా ప్రసాద్ అన్నారు.శనివారం మండవల్లి గ్రామసభ సర్పంచ్ మెండా ఝాన్సీ అధ్యక్షతన జరిగింది.గ్రామంలో పంచాయితీ ద్వారా చేపడుతున్న కార్యకలాపాలను,నిధులు ,ఖర్చుల వివరాలను కార్యదర్శి టి.శ్రీనివాసరావు వివరించారు.ఈసందర్భంగా ఎంపిపి రాము మాట్లాడుతూ ప్రజల నుండి అభిప్రాయాలు,సూచనలు సేకరించి ప్రగతి కార్యక్రమాలు చేపడతామని అర్హులందరికి పథకాల ఫలాలు అందించేందుకు పాటుపడతామన్నారు.ఈవోపిఆర్డి ఆనందబాబు ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఏలూరు నగర ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కర్రీ నాగేశ్వరరావు

విశాలాంధ్ర ఏలూరు: ది ఏలూరు నగర ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కర్రీ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కర్రీ ఈశ్వర రావు ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు మల్లవరపు రంగారావు, ఆధార నాగేశ్వరరావు ఆదాడ నాగేశ్వరరావు, కర్రీ మహేశ్వర రావులు తెలిపారు. శుక్రవారం గన్ బజార్ వద్ద గల నబి కళ్యాణ మండపంలో ఎన్నికలు నిర్వహించారు. మొత్తం పోలైన 214 కాగా కర్రీ నాగేశ్వరరావుకు 195 పోలయ్యాయి. సమీప ప్రత్యర్థి బేతపూడి కిరణ్ కు 16 ఓట్లు వచ్చాయి. దీంతో 175 కోట్ల మెజారిటీతో కర్రీ నాగేశ్వరరావు గెలుపొందినట్లు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కర్రీ ఈశ్వరరావుకు 190 ఓట్లు పోలవగా సమీప ప్రత్యర్థి పుప్పాల ముకుందరావుకు 18 ఓట్లు వచ్చాయి.170 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు పరాజయం పాలైన మాగంటి నాగభూషణం 30 సంవత్సరాల నిరంకుశ పాలనకు తెరపడినట్లు అయింది.అధ్యక్ష ఉపాధ్యక్షులకు పలువురు అభినందనలు తెలిపారు.

జానపద కళలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: ప్రతి ఒక్కరూ జానపద కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ బుర్రకథ కళాకారులు వీరమళ్ళ సత్యనారాయణ అన్నారు. దసరా మహోత్సవాలను పురస్కరించుకొని బొరంపాలెం గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్తనశాల బుర్రకథ కాలక్షేపాన్ని ప్రధాన కథకుడిగా వీరమళ్ళ సత్యనారాయణ వంతలుగా ఎడవల్లి ప్రసాదు, ముత్యాలు ఆలపించిన బుర్రకథను చిన్నారులు, పెద్దలు అద్భుతం ఆసక్తిగా తిలకించారు.